క్లుప్తంగా

రాష్ట్రస్థాయి మేళాకు ఎంపిక



బోధనోపకరణాలతో హరికృష్ణారెడ్డి

భీమారం: విద్యాశాఖ ద్వారా అక్టోబర్ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి కృత్యాధార బోధనాభ్యసన మేళ (టీఎల్‌ఎం)కు భీమారం మండల కేంద్రం బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు హరికృష్ణారెడ్డి ఎంపికయ్యారు. ఉపాధ్యాయుడిని పలువురు అభినందించారు.

విత్తన పంటల పరిశీలన

తాండూర్: 'నాణ్యమైన విత్తనం-రైతన్న నేస్తం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాండూర్, కాసిపేట గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శనివారం పర్యటించారు. కేఎస్‌ఎం 1638వరి పంటను పరిశీలించి వరి పంట దిగుబడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రఘువీర్, శివచరణ్, సురేష్, రాకేష్, మండల వ్యవసాయాధికారి సుష్మ, వ్యవసాయ విస్తీర్ణాధికారి వెంకటేష్, ధనలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

ముందస్తు దసరా వేడుకలు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మంచిర్యాలటౌన్: జిల్లా కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో గల శ్రీచైతన్య స్కూల్లో శనివారం దసరా ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తొమ్మిది మంది దుర్గామాతల వేషధారణలో సాంస్కృతిక భక్తి నృత్యం చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ అరవింద్‌రెడ్డి, ప్రిన్సిపాల్ అయాబ్, కో ఆర్డినేటర్ నాగరాజు, జయశ్రీ, రోజారాణి, ఇంచార్జిలు అనగమాత కృష్ణవేణి, డీన్ శ్యామ్ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

భీమిని(కాసిపేట): యువతి పై లైంగిక దాడికి యత్నించినందుకు గాను యువకుడి పై శనివారం కేసు నమోదు చేసినట్లు భీమిని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని అక్కలపల్లి గ్రామానికి చెందిన ఆరె సురేష్ అనే యువకుడు ఈ నెల 17న ఉదయం గ్రామశివారులో కాలకృత్యాలకు వెళ్తున్న అదే గ్రామానికి చెందిన 22ఏళ్ల యువతిపై లైంగిక దాడికి యత్నించినట్లు తెలిపారు. బాధిత యువతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా బొడ్డెమ్మ వేడుక



చెన్నూర్: పట్టణంలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం స్థానిక బ్రాహ్మణ సేవ సంఘ భవనంలో మహిళలు బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బొడ్డెమ్మను మధ్యలో పెట్టి లయబద్ధంగా తిరుగుతూ ఆడిపాడారు.

బియ్యం పట్టివేత

రామకృష్ణాపూర్: స్థానిక రవీంద్రఖని రైల్వేస్టేషన్ నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యంను శనివారం మందమర్రి తహసీల్దార్ సతీష్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. సుమారు మూడు క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యంను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మండల టాపర్లకు నగదు అందజేత

జన్నారం: పదో తరగతిలో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థి యోగేశ్వర్‌కు రూ.5వేలు, రెండో ర్యాంకు సాధించిన వేల్పుల నరేందర్‌కు రూ.4వేలు, మూడో ర్యాంకు సాధించిన కొత్త అనిల్ కు రూ.3వేలు నగదును రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం విద్యార్థులను వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం మోహన్‌రెడ్డి, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాగా వేస్తేనే....జాగ



ఈ ఫొటోలో కనిపిస్తున్న దృశ్యం సీసీసీ కార్నర్‌లోనిది. ఇక్కడి పెట్రోల్ బంక్ ఎదుట రోడ్డు పక్కన వేసిన ఈ చీరలు, చున్నీలు, పరదాలన్నీ కూడా ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మ పండుగ కోసం చిల్లర వర్తకులు వేసినవి. ఇక్కడ బతుకమ్మలను పేర్చడానికి అవసరమైన పూలు విక్రయిస్తారు. జాగా దొరకదనే ఉద్దేశంతో చిల్లర వ్యాపారులు ఒక రోజు ముందే శనివారం ఇలా పాగాలు వేసి తమ జాగను రిజర్వ్ చేసుకున్నారు. - శ్రీరాంపూర్

మురుగు నీరే దిక్కు..!

మంచిర్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని మజీద్‌వాడకు వారం రోజుల నుంచి తాగడానికి మురుగు నీరే దిక్కవుతోంది. అసలే వ్యాధుల కాలం..మురుగు నీరు తాగితే రోగాల రావా అంటూ కాలనీ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తలాపునే గోదావరి ఉన్నా తాగునీటి కోసం తండ్లాడాల్సి వస్తోందని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



'భగీరథ'.. నీరు వృథా



వేమనపల్లి: మండల కేంద్రంలోని బొగుడగూడంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతుంది. వాటర్‌ట్యాంకు నిండిన తర్వాత ఓవర్‌ఫ్లో అయి నీరు వృథాగా పోతున్నా అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదు. దీంతో ట్యాంకు చుట్టుపక్కల నీరు చేరి బురదమయంగా మారుతోంది. మట్టి రోడ్డు మొత్తం వరద నీటితో బురదగా దర్శనమిస్తోంది.

నవరాత్రులకు సిద్ధం..!



వేంపల్లిలో దుర్గాదేవి నవరాత్రులకు దేవి విగ్రహాల తయారీలో నిమగ్నమైన కళాకారులు

- అందమైన రూపాల్లో అమ్మవారి ప్రతిమల తయారీ
- 22నుంచి దుర్గాదేవి నవరాత్రోత్సవాలు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దుర్గాదేవి నవరాత్రులు, దసరా ఉత్సవాల సందడి మొదలయ్యింది. దేవీ శరన్నవరాత్రులు సెప్టెంబర్ 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు సిద్ధమవుతున్నారు. ఏటా ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్టించి దేవి నవరాత్రులను అంగరంగ వైభవంగా నిర్వహించి గోదావరి నదిలో నిమజ్జనం చేయడం ఆనవాయితీగా వస్తోంది. దాదాపు 30సంవత్సరాలకు పైగా విగ్రహాల తయారీలో ఉన్న స్థానిక కళాకారులే అమ్మవారి విగ్రహాలను తయారు చేస్తూ విక్రయిస్తున్నారు.

దాండియా ఆటలు..

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని దుర్గాదేవి ఆలయ ఆవరణలో 22వ తేదీ రాత్రి 7గంటల నుంచి మహిళల భజనలతో పాటు దాండియా ఆటలు నిర్వహిస్తున్నట్లు పున్నంచంద్ దిలీప్‌కుమార్ అగర్‌వాల్ తెలిపారు. 30వ తేదీన శ్యామ్ దివానే కీర్తన్ మండలిలచే విశాల్ జాగ్‌రన్, అక్టోబర్ 1న ఉదయం 10గంటలకు దేవీ హోమం, మధ్యాహ్నం నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా నిమజ్జన శోభాయాత్ర ఉంటుందని ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని అమ్మవారికి కృపకు పాత్రులు కావాలని కోరారు.

విభిన్న రూపాల్లో

జిల్లా కేంద్రానికి సమీపంలోని వేంపల్లి శివారులో ఏటా వినాయక, దుర్గాదేవి విగ్రహాల తయారీ ప్రత్యేకంగా చేపడుతూ ఉంటారు. ఇప్పుడు దేవి నవరాత్రులు రానుండటంతో పెద్ద ఎత్తున దేవి విగ్రహాలను తయారు చేసి రంగులను అద్దుతుండగా విగ్రహాల తయారీ తుదిదశకు చేరింది. అన్నపూర్ణేశ్వరీ, సింహవాహిని, మహంకాళీ, పులి వాహనంపై మాతేశ్వరీ వంటి రూపాల్లో దుర్గాదేవి విగ్రహాలను తయారు చేస్తున్నారు. లాంగ్‌చైన్, డైమండ్స్, కమ్మలు, ముక్కు పుడక, గాజులు, పొడవాటి హారాలు, నెక్లెస్, సహజ సిద్ధంగా కనబడేందుకు కురులు ఏర్పాటు చేస్తూ విగ్రహాలను ఆకర్షణగా మలుస్తున్నారు. దేవి విగ్రహాలను రూ.5వేల నుంచి రూ.25వేల వరకు అమ్ముతున్నారు.

వైద్య సేవలు వినియోగించుకోవాలి



జీసీసీ చైర్మన్ తిరుపతికి ప్రశంసా పత్రం ఇస్తున్న సురేఖ



స్వశక్తి పరివార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సురేఖ

లక్సెట్టిపేట: ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో శనివారం ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, దీని వల్ల క్యాన్సర్ లాంటి వ్యాధులను గుర్తించవచ్చన్నారు. ఆసుపత్రి ఆవరణలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహారాన్ని పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్, డీసీహెచ్ కోటేశ్వర్, డీపీసీ సురేందర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు సురేష్, సీడీపీవో రేష్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

రక్తదానం మహా దానం

లక్సెట్టిపేట: దానాల్లోకెల్లా రక్తదానం మహాదానం అని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు పుట్టినరోజు పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి రక్తదానం చేయడంతో ధృవీకరణ పత్రాన్ని అందజేశారు. దండేపల్లి, లక్సెట్టిపేట మండలాల నుంచి సుమారు 300మంది రక్తదానం చేసినట్లు తెలిపారు. నాయకులు ఎండీ ఆరీఫ్, పింగిళి రమేశ్, శ్రీనివాస్, గద్దం త్రిమూర్తి, చింత అశోక్, నాగభూషణం, పూర్ణచందర్, రాజు పాల్గొన్నారు.

'డ్రగ్స్‌కు అలవాటు పడొద్దు'

మంచిర్యాలక్రైం: యువత డ్రగ్స్‌కు అలవాటు పడొద్దని, జీవితాలను అంధకారం చేసుకోవద్దని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల యాంటీ డ్రగ్స్ కో ఆర్డినేటర్ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థిని, విద్యార్థులతో, కళాశాల సిబ్బందితో కలిసి యాంటీ డ్రగ్స్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం డ్రగ్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. యువత చెడు అలవాట్లకు, మత్తుకు దూరంగా ఉండాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది గంగయ్య, కుమార్, రాజయ్య, మహేష్, కుమార్, రాజు, కరుణాకర్, కనకలక్ష్మి, త్రివేణి, కుమార్, మధుసూధన్, నవీన్, రసూల్, శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్

బెల్లంపల్లిరూరల్: పరిసరాలను ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినంను పురస్కరించుకొని బీజేపీ ఆధ్వర్యంలో శనివారం బెల్లంపల్లిలోని షంషీర్‌నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలు, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలు పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతతోనే ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సూచించారు. కన్నాల శివారులోని శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ, మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు పట్టి వెంకటకృష్ణ, కార్యదర్శి రాచర్ల సంతోష్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి, నాయకులు గోవర్ధన్, శ్రావణ్, మోహన్, ప్రకాష్, కమల, సుమలత, నవీన్, శ్రీనివాస్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.



చెత్తను తొలగిస్తున్న బీజేపీ నాయకులు

విరాళాలు సేకరించి.. అండగా నిలిచి



విరాళాలు అందిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

భీమారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం సీసీసీలోని అనాథాశ్రమానికి రూ.10వేలు విరాళంగా అందజేశారు. అనాథలకు అండగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులు గ్రామంలో విరాళాలు సేకరించారు. ఇందులో నాలుగో తరగతి చదువుతున్న దుర్గం హనీష అధిక మొత్తంలో విరాళాలు జమ చేసింది. ఆశ్రమం నిర్వాహకులు విద్యార్థులకు మెడల్స్ బహూకరించారు.

క్షయ నివారణకు చర్యలు

- కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాలఅగ్రికల్చర్: క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బ్రౌన్స్ స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో శనివారం టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అనిత, ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్‌లతో కలిసి అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 797పాజిటివ్ కేసులు ఉన్నాయని తెలిపారు. అనంతరం 10మంది వ్యాధిగ్రస్తులకు పోషకాహారం కిట్లను పంపిణీ చేశారు. మిగితా కిట్లను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా వ్యాధిగ్రస్తులకు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్రౌన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు డా. వెంకట శ్రీధర్, సంస్థ ప్రతినిధులు, టీబీ సమన్వయకర్త సురేందర్, మాస్‌మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యాధిపై అవగాహన

భీమిని(కాసిపేట): సత్వర వ్యాధి నిర్ధారణ క్షయవ్యాధి నివారణకు మార్గమని బెల్లంపల్లి డివిజన్ క్షయ వ్యాధి సూపర్‌వైజర్ శ్రీపెల్లి శశికాంత్ సూచించారు. భీమిని మండల కేంద్రంలో ఖర్జీ భీంపూర్ ఆరోగ్య ఆయుష్మాన్ శిబిరం దగ్గర, అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. బీపీ, షుగర్, హెచ్ఐవీ, హైపటైటీస్ బీ, సితో పాటు టీబీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామిడి జలపతి, హెల్త్ అసిస్టెంట్ ఉమాశంకర్, ఎమ్‌ఎల్‌హెచ్‌పీలు ఉమామహేందర్, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



పోషకాహార కిట్లు అందించిన వారితో కలెక్టర్ కుమార్ దీపక్

క్రీడల్లో ఉన్నతంగా రాణించాలి

బెల్లంపల్లిరూరల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉన్నతంగా రాణించాలని ఎంఈవో జాడి పోచయ్య అన్నారు. మున్సిపాలిటీలోని తాపీ సంఘం భవన్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ జిల్లా స్థాయి అండర్-14 కరాటే ఎంపిక పోటీలను శనివారం ఆయన ప్రారంభించారు. పోటీల్లో 120మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ విభాగంలో తొమ్మిది మంది బాలికలు, తొమ్మిది మంది బాలురు పోటీల్లో ఎంపికయ్యారు. పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో డీసీఈబీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, ఆకెనపల్లి, బజారు ఏరియా బాలుర జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దామోదర్, రఘుబాబు, క్వాలిటీ కో-ఆర్డినేటర్ సత్యనారాయణ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి యాకూబ్, పీడీలు చాంద్ పాషా, రవి, పీఈటీలు రాజ్ మహ్మద్, పద్మ, కరాటే అసోసియేషన్ సభ్యులు రవి, వెంకటేష్, శివ మహేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఎంపికైన క్రీడాకారులతో అధికారులు

గీత కార్మికులను ఆదుకోవాలి

తాండూర్: గీత వృత్తినే జీవనాధారంగా చేసుకొని కాలం వెళ్లదీస్తున్న గౌడ కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని మోకుదెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి భూసారపు మొండిగౌడ్ కోరారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం గీత కార్మికులకు ఇస్తామన్న కాటమయ్య కిట్లు అందకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతూ గీత కార్మికులు మృత్యువాత పడుతున్నారన్నారు. ఇటీవల బెల్లంపల్లి మండలం మాలగురిజాలలో పోతుగంటి శంకర్ గౌడ్ అనే కార్మికుడు చెట్టు ఎక్కి జారిపడి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మోకు దెబ్బ నాయకులు తాళ్లపల్లి శంకర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి పేరుమళ్ల భాస్కర్‌గౌడ్, జిల్లా కార్యదర్శి రమేష్‌గౌడ్, నాకులు సృజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడుల్లో బతుకమ్మ సంబురాలు

- ఆటపాటలతో అదరగొట్టిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

దండేపల్లి/మందమర్రిరూరల్/చెన్నూర్‌రూరల్/జన్నారం/భీమారం/రామకృష్ణాపూర్/బెల్లంపల్లిరూరల్/తాండూర్/నెన్నెల/జైపూర్/మంచిర్యాలటౌన్: ప్రభుత్వం పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులు ప్రత్యేక దుస్తులు ధరించి పాఠశాలలకు వెళ్లారు. ఉపాధ్యాయులతో కలిసి తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను ముస్తాబు చేశారు. పాటలు పాడుతూ బతుకమ్మ ఆడుతూ ఆనందంగా గడిపారు. బతుకమ్మ ఆటలు, పాటలతో పాఠశాలల్లో కోలాహల వాతావరణం నెలకొంది.



కిష్టంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...



దండేపల్లి: లింగాపూర్ మోడల్ స్కూల్‌లో..



జన్నారం: వివేకానంద పాఠశాలలో...



మందమర్రిరూరల్: మోడల్ స్కూల్లో...



భీమారం: బూర్గుపల్లి పాఠశాలలో...



జైపూర్ కస్తూర్బాగాంధీ విద్యాలయంలో...

సంక్షిప్త వార్తలు

• జోనల్ స్థాయికి ఎంపిక

చెన్నూర్‌రూరల్: జైపూర్‌లో 19న నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 19 విభాగంలో వాలీబాల్ పోటీల్లో మండలంలోని ఆస్నాద జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి వడ్లకొండ నందకిషోర్ అద్భుతమైన ప్రతిభ కనబర్చి జోనల్ స్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో పాఠశాల హెచ్‌ఎం అనురాధ, పీఈటీ సత్యనారాయణ, ఉపాధ్యాయుడు రఘుపతి రెడ్డి విద్యార్థిని అభినందించారు.

• యాంత్రిక పరికరాల పంపిణీ

జైపూర్: మండలంలోని ఇందారంలో శనివారం ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన పథకం(పీఎంకెఎస్‌వై) అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉత్పాదకత పెంపుదల కింద 75శాతం సబ్సిడీపై రైతులకు యాంత్రిక పరికరాలు అందజేశారు. 14మంది రైతులకు మంజూరైన యాంత్రిక పరికరాలను ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతిబాపు రావు పంపిణీ చేశారు.

• పాఠశాలకు పోడియం అందజేత

జన్నారం: మండలంలోని మురిమడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ అనుముల రాజన్న స్టేజీ పోడియంను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తోట లచ్చన్న, జోన్ చైర్‌పర్సన్ సతీశ్, లయన్స్‌క్లబ్ సభ్యులు సురేశ్, మల్లేశ్, పవన్‌కుమార్ తదితరులున్నారు. మండలంలోని లోత్‌ర్రే గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పొనకల్‌కు చెందిన అప్పాల అంజన్న, జలపతిలు దుస్తులను అందజేశారు.

• విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

తాండూర్: ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని తంగళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఈవో మల్లేశం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దూడపాక భరత్, పాగిడి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

• పరామర్శ

మంచిర్యాలటౌన్: ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్(ఆదాని సిమెంట్) దేవాపూర్ ఫ్యాక్టరీ కాంట్రాక్టు కార్మికుడు రేణిగుంట శంకర్ మృతదేహం మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉండగా, శనివారం యూనియన్ అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు పరిశీలించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.